www.vishalabharati.com
epaper:vishalabharati.com
సోమవారం, హైదరాబాద్
16 అక్టోబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



## జయహో భారత్..
క్రికెట్ వీరులకు మద్దతుగా ర్యాలీ..
3



### బీసీల ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం కృషి

రాష్ట్రంలో బీసీల ఆత్మగౌరవం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు.
6



### ఈ ఎన్నికలు 'కాస్ట్ లీ' గురూ

- అసెంబ్లీలో చోటుకోసం భారీమూల్యం తప్పదు.
- కోట్లు గుమ్మరిస్తేనే అసెంబ్లీలో అడుగుపెట్టేది.
- రాజకీయం సామాన్యునికి అందని ద్రాక్షేనా ఇక.

5



### జర్నలిస్టు వాసుపై దాడి హేయమైన చర్య

- రౌడీ షీటర్ల అండ దండలతో జర్నలిస్టుపై దాడి
- జర్నలిస్టులపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి
- జర్నలిస్ట్ పై దాడి చేసి జర్నలిస్ట్ పైనే కేసు పెట్టిన వైనం

6

## బీఫారం అందుకున్న వై.అంజయ్యయాదవ్

షాద్ నగర్, విశాలభారతి: షాద్ నగర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న వై.అంజయ్యయాదవ్ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆదివారం బీ-ఫారం అందుకున్నాడు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోయే 51 మంది ఎమ్మెల్యే అభ్యర్థులకు ముఖ్యమంత్రి కేసీఆర్ బీ-ఫారాలు అందించారు. బీ-ఫారం అందుకున్న అనంతరం ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ ముఖ్యమంత్రి కేసీఆర్ పాదాలకు అభివందనం చేశారు.దీంతో బిఆర్ఎస్ అభ్యర్థులలో మార్పులు చేర్పులు జరుగవచ్చు అని టికెట్ పై ఆశలు పెంచుకున్న చౌలపల్లి ప్రతాప్ రెడ్డికి దారులు మూసుకుపోయినట్లే.







# కృషీవలుడికే కాంగ్రెస్ టికెట్ కేటాయింపు

- ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలోనే అంకితభావానికి అందలం.
- షాద్ నగర్ కాంగ్రెస్ టికెట్ "వీర్లపల్లి"కే.

**షాద్ నగర్,విశాలభారతి:** పార్టీ ఏ కార్యక్రమం అప్పజెప్పిన అంకితభావంతో పనిచేశాడు.ఎంతో మంది అవకాశాలు వచ్చాయని పార్టీని వీడారు. కానీ అతను మాత్రం కష్టకాలంలో పార్టీలోకి వచ్చాడు. నియోజకవర్గంలో ఇక పార్టీ పని అయిపోయిందని అనుకున్నోళ్ళే అసూయపడేలా, దిక్కు తోచని స్థితిలో వున్న కార్యకర్తలలో ధైర్యం నింపి అధికార పార్టీకి దీటుగా కాంగ్రెస్ పార్టీని నిలిపి అధిష్టానం అప్పగించిన కార్యక్రమాలను విజయవంతం చేసిన "కృషీవలుడి"కే పార్టీ అధిష్టానం కాంగ్రెస్ పార్టీ షాద్నగర్ నియోజకవర్గ టికెట్ కేటాయించింది. అతడే టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్. కాంగ్రెస్ అధిష్టానం ఆదివారం మొదటి విడత విడుదల చేసిన 55మంది అభ్యర్థుల జాబితాలో షాద్ నగర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కె.శంకరయ్య అలియాస్ వీర్లపల్లి శంకర్ కు కాంగ్రెస్ అధిష్టానం టికెట్ కేటాయించడంతో పట్టణంలో ఆయన అభిమానులు, కార్యకర్తల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. స్థానిక చౌరస్తాలో పటాసులు పేల్చి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టానికి తగ్గ ఫలం లభించిందని వీర్లపల్లిశంకర్ గెలుపు ఖాయమని వారు అన్నారు. ఎల్లప్పుడు ప్రజాక్షేత్రంలోనే ఎక్కువగా ఉంటూ పార్టీ అండతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన వీర్లపల్లి శంకర్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా ముందుకు సాగుతామని అన్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మహిళా కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్, మైనార్టీ సెల్, బీసీ సెల్, ఎస్టీసెల్, కాంగ్రెస్ అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### సీఎం కేసీఆర్ ఆశీర్వాదం..ప్రజల అభిమానం..
## హ్యాట్రిక్ విజయానికి నాంది

- ప్రతిపక్షాల దిమ్మతిరిగేలా బిఆర్ఎస్ మేనిఫెస్టో
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

2

## సామాన్య ప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ



- బోడుప్పల్ అభివృద్ధిలో ఎమ్మెల్యే నిధులు ఎన్ని ఖర్చు పెట్టావో చెప్పు మల్లారెడ్డి.
- టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

2




# సీఎం కేసీఆర్ ఆశీర్వాదం..ప్రజల అభిమానం..

# హ్యాట్రిక్ విజయానికి నాంది

- **ప్రతిపక్షాల దిమ్మతిరిగేలా బిఆర్ఎస్ మేనిఫెస్టో**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :** ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీర్వాదం..పటాన్ చెరు నియోజకవర్గ ప్రజల అభిమానంతో రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మూడోసారి పోటీ చేసే అవకాశం రావడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గడపగడపకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారి ఆదరాభిమానాలతో హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పటాన్ చెరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బీఫామ్ అందుకున్నారు. ఈ సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంబరాల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రెండుసార్లు పటాన్ చెరు ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో పాటు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోనూ హ్యాట్రిక్ విజయాన్ని అందించి సీఎం కేసీఆర్ కు కానుకగా అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా సీఎం కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో రూపొందించారని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అఫ్జల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా

# తోటకూర వజ్రేష్ యాదవ్



**బోడుప్పల్,విశాలభారతి:** మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ ను ప్రకటించారు. ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 55 మందితో కూడిన తొలి జాబితాలో మేడ్చల్ స్థానం నుండి తోటకూర వజ్రెష్ యాదవ్ ను అభ్యర్థిగా ప్రకటించారు.

**తోటకూర వజ్రెష్ యాదవ్ వివరాలు**

తోటకూర వజ్రెష్ యాదవ్ (జంగయ్య యాదవ్)
జననం: 19101965
భార్య: తోటకూర లక్ష్మీ యాదవ్ (మాజీ సర్పంచ్ బోడుప్పల్) తల్లిదండ్రులు: ఎల్లయ్య యాదవ్, ఎల్లమ్మ
నివాసం: బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్, ప్రశాంత్ నగర్ కాలనీ. సంతానం: తోటకూర అజయ్ యాదవ్ ( కార్పొరేటర్)శ్రావణ్ యాదవ్,డాక్టర్ సరితా యాదవ్.
నిర్వహించిన పదవులు: బోడుప్పల్ వార్డ్ మెంబర్, ఉప సర్పంచ్, 2009 లో పీఆర్పీ మేడ్చల్ అభ్యర్థిగా పోటి,2014 లో టీడీపీ అభ్యర్థిగా మేడ్చల్ ఎమ్మెల్యేగా పోటి చేసి ద్వితియ స్థానంలో నిలిచారు. టీడీపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేస్తున్నారు.

# ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు



**మేడ్చల్, విశాల భారతి:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఎన్నికల నేపథ్యంలో రద్దుచేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.




# సామాన్య ప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ

- **బోడుప్పల్ అభివృద్ధిలో ఎమ్మెల్యే నిధులు ఎన్ని ఖర్చు పెట్టావో చెప్ప మల్లారెడ్డి.**
- **టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్**



**బోడుప్పల్,విశాలభారతి:** రానున్న ఎన్నికలు అవినీతిలో కూరుకుపోయినా బిఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు అభివృద్ధిని ఆకాంక్షించే సామాన్య ప్రజల పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ అని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేయబోయే ఆరు గ్యారెంటీ ల పథకం ప్రచారంలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో 25వ డివిజన్,12వ డివిజన్, 13వ డివిజన్ లలో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు దోపిడికి గురయ్యారని, ఈ దోపిడిని అరికట్టేందుకు తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పథకాన్ని రూపొందించిందని, ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. మేడ్చల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి కూడా ఆయన మల్లారెడ్డి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కు తన నిధుల నుంచి ఎన్ని నిధులు కేటాయించారో ప్రజలకు తెలియజేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు అవినీతిలో కూరుకుపోయిన మంత్రి మల్లారెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుపల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్,తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిలు కొత్త ప్రభాకర్ గౌడ్,విశ్వం గుప్త,సీనియర్ నాయుకులు నర్సింగ్,బొమ్మక్ రమేష్,పోగుల వీర రెడ్డి,దేవరకొండ వీరాచారి, చింతల శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్ గుప్త,తోటకూర అశోక్ యాదవ్,హరినాథ్ రెడ్డి,జ్ఞానేశ్వర్,తోటకూర రాజు యాదవ్,రాపోలు ఉపేందర్,జెన్నరాజు,తోటకూర విజయ్ యాదవ్,పులకండ్ల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పుగల ప్రశాంత్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరప్ప,అమరేందర్ రెడ్డి,మేకల శ్రీనివాస్ గౌడ్,రాపోలు రామస్వామి, చీరాల జంగయ్య, మధు గౌడ్,లింగం గౌడ్,గణేష్ నాయక్,సురేష్, రాపోలు రాము,అరవింద్,యూత్ నాయకులు సిలివేరి విజయ్,శ్రవణ్ రెడ్డి,గడ్డం సాయి,జడిగే మహేష్,జడిగే వినోద్,భాస్కర్ రెడ్డి,చంద్ర రెడ్డి, వినయ్,అరుణ్,సునీల్ తదితరులు పాల్గొన్నారు




# ఐ స్పోర్ట్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఇంటర్నల్ టోర్నమెంటు

**మేడిపల్లి,విశాలభారతి:** బోడుప్పల్ లోని ఐ స్పోర్ట్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో క్రిడ్జీ నిర్వాహకులు కృష్ణారెడ్డి ఆద్వర్యంలో ఇంటర్నల్ టోర్నమెంటు ను నిర్వహించారు. రెండు రోజులపాటు సాగిన పోటీలలో ప్రథమ బహుమతి భరత్,అభయ్ ద్వితీయ బహుమతి శ్రీనివాస్,సురేష్. తృతీయ బహుమతి రామకృష్ణ, పుల్లారావు గెలుపొందిన వారికి ముఖ్య అతిథిగా తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల సత్యనారాయణ విచ్చేసి బహుమతి ప్రధానం చేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరదృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. బ్యాడ్మింటన్ ఆడడం వలన ఆస్తమా లాంటి రోగాలు దరి చేరవని తెలిపారు. టోర్నమెంట్ నిర్వహించిన కృష్ణారెడ్డికి, ఐ స్పోర్ట్స్ బ్యాడ్మింటన్ అకాడమీ అధినేత సూర్య, కోచ్ అశోక్ కు అభినందనలు తెలిపారు. నిర్వాహకులు కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం రోజు కొంత సమయం కేటాయిస్తే ఒత్తిడిని జయించవచ్చని అన్నారు. మా విద్యాసంస్థ ద్వారా ఎంతో మందికి ఐఐటి, జేఈఈ, నీట్ లో ర్యాంకులు సాధించినారు ముందు ముందు కూడా ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తానని చెప్పినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు చంద్రం, రాజేష్ ,గోపాల్ రావు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
03
సోమవారం,
16 అక్టోబర్ 2023
హైదరాబాద్



# చంద్రబాబు ఆరోగ్యం కోసం చండిహోమం

**సైకోలను ఎదుర్కొనే సామర్థ్యం తో పాటుగా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి**

**సికింద్రాబాద్, విశాలభారతి:** చంద్రబాబు నాయుడు ఆరోగ్యం రాజమండ్రి జైల్లో క్షీణిస్తోన్న సందర్భంగా ఆయనకు వాతావరణం అనుకూలించలని, సంపూర్ణ ఆరోగ్యం తో త్వరగా రిమాండ్ నుండి విడుదల కావాలని ఆదివారం ఓయూలో చంద్రబాబు నాయుడు అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు, ఓయూ పరిశోధన విద్యార్థి తలారి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర దేవి నవరాత్రుల సందర్భంగా నారా చంద్రబాబు, భువనేశ్వరి దంపతుల, పేరా పునుగునిల్ల గోత్రనమాలతో చండీ హోమం నిర్వహించారు. న్యాయనికి ఎన్నో రోజులు సంకెళ్లతో బంధించలేరని,చంద్రబాబు నాయుడు పూర్తి స్థాయిలో నిర్దోషిగా బయటకు రావడం తథ్యం అని,ఎన్నో రోజులు అధికారంతో వ్యవస్థను మేనేజ్ చేయలేరు అన్నారు.మరొకవైపు యువ నేత లోకేష్ కూడా రోజు రోజుకు పరిణీతి చెందటం అధికారపార్టీ కి మింగుడు పడటం లేదన్నారు. ఆదిపరాశక్తి బెజవాడ కనకదుర్గమ్మ ఆశిశులు చంద్రబాబు నాయుడు కు ఉండాలి దుష్టు లను ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలను బాబుగారికి ప్రసాదించలని,బాబుగారి కుంటుంభనికి మనోధైర్యం ఇవ్వాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు శ్రీనివాసరావు చెప్పారు.

# యువత చూపు బీఆర్ఎస్ వైపు

- ముచ్చటగా మూడోసారి అధికారం బీఆర్ఎస్ పార్టీదే
- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** యువత చూపు బిఆర్ఎస్ పార్టీ వైపు ఉందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ బీజేపీ,నేతలు ఎమ్మెల్యే గాంధీ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ రాజీవ్ గృహ కల్ప కాలనీల కి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 100 మంది నాయకులు,కార్యకర్తలు, యువకులు శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, ప్రసాద్ ఆధ్వర్యంలో వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ యువత పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని,కంటికి రెప్పలా చూసుకుంటానని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చి చేరుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ ని ఆదరిస్తూ ఆశీర్వాదిస్తున్నారని ఆయన తెలిపారు.సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సైతం తమ వెంట రావడం పార్టీకి శుభసూచకం అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చింతకింది రవీందర్ గౌడ్,పద్మారావు, అక్తర్,శశాంక్,సాయి,పవన్ పాల్గొన్నారు.



# గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ సాయిబాబా

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జన్మదినం సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయిబాబా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుతో కలిసి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించే దిశగా తామంతా ఎమ్మెల్యే గాంధీ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.





# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవి

- కేంద్ర మాజీ మంత్రి ప్రతాప్ చంద్ర సారంగి,
- బోయిని అనూష మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**శేరిలింగంపల్లి విశాల భారతి :** హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్ పేట్ గ్రామంలో బిజెపి కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.బతుకమ్మ సంబరాల్లో భాగంగా కేంద్ర మాజీ మంత్రివర్యులు ప్రతాప్ చంద్ర సారంగి ముఖ్యఅతిథిగా హాజరైన మహిళలతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో పండగలు ఒక ఐక్యమత్యాన్ని నింపుతాయని ప్రతి ఒక్కరూ జాతి మతం కులం ప్రాంతం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఈ పండుగ వాతావరణం లో కలిసిపోవడం చూస్తుంటే తెలంగాణ సంస్కృతి చాలా గొప్పదన్న విషయాన్ని నేను ఇక్కడ గమనిస్తున్నానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మువ్వా సత్యనారాయణ,రవి కుమార్ యాదవ్,మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి,కాంటెస్టెంట్ కార్పొరేటర్లు కల్పన, సింధు రెడ్డి,శ్రీధర్ రావు,మనోహర్,రవి గౌడ్,శ్రీశైలం కురుమ,ఆకుల లక్ష్మణ్,వీరు యాదవ్,దేవేందర్, పవన్,జగన్ గౌడ్,శ్రీనివాస్ యాదవ్,మహమ్మద్ సలీం,రవి ముదిరాజ్,అశోక్ నాయి, నవీన్,తదితరులు పాల్గొన్నారు.



# జయహో భారత్..

**క్రికెట్ వీరులకు మద్దతుగా ర్యాలీ..**

**తార్నాక,విశాల భారతి:** చరిత్ర మారలేదు.. వన్డే వరల్డ్ కప్ లో పాకిస్తాన్ పై టీం ఇండియా రికార్డు చెక్కుచెదరలేదు. శనివారం జరిగిన మ్యాచ్లో ఇండియా 7 వికెట్ల తేడాతో పాకిస్తాన్ ను ఓడించింది. ఇండియా విజయం సాధించడంతో బీజేవైఎం యువ మోర్చా నాయకులు ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుండి క్రికెట్ అభిమానులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా నగర ప్రధాన కార్యదర్శి చుక్క గణేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద స్టేడియం వేదికగా క్రికెట్ హిస్టరీ లోనే బిగ్గెస్ట్ మ్యాచ్ ను ఇండియా వన్ సైడ్ చేసిందన్నారు. నవరాత్రుల ముంగిట పాకిస్తాన్ కు మరో కాల రాత్రి మిగిలిందని,వరల్డ్ కప్ దాయాదితో ముఖాముఖి రికార్డును పెంచిందన్నారు. మూడోసారి కప్పు కొట్టాలన్న టార్గెట్ తో ఇండియా చూస్తుందన్నారు. టీమిండియా ఇదే జోరుతో వరల్డ్ కప్ కోడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో పోచయ్య యాదవ్,ఘర్మ మోహన్ రావు, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.






# వజ్రేష్ యాదవ్‌కు కాంగ్రెస్ టికెట్ ప్రకటించడంతో సంబరాలు చేసుకున్న బోడుప్పల్ ప్రజలు

**బోడుప్పల్ ,విశాలభారతి:** మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తోటకూర వజ్రేష్ యాదవ్ కు అధిష్టానం టికెట్ ప్రకటించిన నేపథ్యంలో బోడుప్పల్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.ఈ మేరకు బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి నేతృత్వంలో కార్పొరేటర్లు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని టపాసులు కాల్చి,స్వీట్లు పంచిపెట్టుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బోడుప్పల్ వ్యక్తికి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు.





# రాయదుర్గం టి వర్క్స్ లో విద్యార్థులకు డాక్టర్ కలామ్స్ లెగసి హ్యాకథాన్

**పలు స్టార్టప్ లను ఆవిష్కరించిన విద్యార్థులు**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాజీ రాష్ట్రపతి,మిసైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా రాయదుర్గం టి వర్క్స్ లో విద్యార్థులకు డాక్టర్ కలామ్స్ లెగసి హ్యాకథాన్ ను ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనిధి, వీఎన్ఆర్ తో పాటు పలు ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలకు చెందిన విద్యార్థులు పలు స్టార్టప్ లను ఆవిష్కరించారు.నిత్య జీవితంలో అవసరమైన వస్తువులను ఆవిష్కరించడమే కాకుండా వాటిని తయారు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా విద్యార్థులు చేసిన ఆవిష్కరణలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఐట్రిపుల్ రోబోటిక్, ఆటోమేషీన్ ఛైర్మెన్ డాక్టర్ సుదర్శన్ జయబాలం,డాక్టర్ రమాదేవి,కేంద్ర,సూక్ష్మ, మధ్యతరగతి,మంత్రిత్వ శాఖ డైరెక్టర్ గ్లోరీ స్వరూప, మౌనిక మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విద్యార్థుల సృజనాత్మకతకు పట్టం కడుతూ వారిని ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో కొత్త ఆవిష్కరణలకు ఆస్కారం ఇస్తూ వారిని ప్రోత్సహించేందుకు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఇన్నోవేషన్స్ అనేవి ఎప్పుడూ జరగాలన్న ఉద్దేశ్యంతో మొదలు పెట్టిన ఈ కార్యక్రమంలో నిరంతరం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఇన్నోవేషన్స్ కార్యక్రమంలో పాల్గొనేందుకు మొత్తం 60 కాలేజీలకు సంబంధించిన విద్యార్థులు పోటీపడగా అందులో నుండి 21 కాలేజీలకు చెందిన వినూత్నమైన ప్రాజెక్ట్ లు తయారు చేసిన విద్యార్థులను ఇక్కడికి ఆహ్వానించినట్లు తెలిపారు. విద్యార్థుల ఆవిష్కరణలు సమాజానికి ఉపయోగపడాలని, కేవలం ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శించడమే కాకుండా వాటిని ప్రజా అవసరాల కోసం ఉపయోగపడేలా రూపొందించాలని అన్నారు. అలాంటి వాటికి ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అందించేలా ప్రయత్నిస్తామని కేంద్ర సూక్ష్మ, మధ్య తరహా ప్రాజెక్టు డైరెక్టర్ గ్లోరీ స్వరూప తెలిపారు. డాక్టర్ సుదర్శన్, మౌనిక మాట్లాడుతూ.. ఇటీవల తాము తయారు చేసిన రోబోలకు ప్రధాని నరేంద్ర మోడీ నుండి అభినందలు లభించాయని, అలాగే ఇరానీ ఛాయ్ ప్రాజెక్టు విజయవంతం అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, టీ వర్క్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# కుట్రలు, కుతంత్రాల రాజకీయాలకు గోరి కాడదాం

- **అవినీతి పాలనను అంతం చేద్దాం.**
- **బీజేపీ అభ్యర్థి ని భారీ మెజారిటీతో గెలిపిద్దాం.**
- **కేశంపేట బీజేపీ ఆత్మీయసమ్మేళనంలో నాయకులు.**

**షాద్ నగర్,విశాలభారతి:** రాబోయే ఎన్నికలలో తెలంగాణలో కుట్రలు, కుతంత్రాల రాజకీయాలకు గోరికడదామని, అవినీతి పాలనను అంతం చేసి బీజేపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిద్దామని బీజేపీ మండల ప్రధానకార్యదర్శి రొల్లు రఘు రాములు గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం కేశంపేట మండలకేంద్రంలో నిర్వహించిన కేశంపేట మండల బీజేపీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం విజయవంతం అయినది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఎవరిని అభ్యర్థిగా ప్రకటిస్తే వారికి మద్దతు తెలిపి కచ్చితంగా గెలిపించే విధంగా మనవంతు కృషి చేద్దామని, మండలం నుండి అత్యధిక మెజారిటీ భారతీయ జనతా పార్టీకి ఇచ్చేవిధంగా అందరం కష్టపడదామని అన్నారు. మండలంలో అన్ని గ్రామాలు తిరిగి భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి ఓటువేసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేసి బిజెపి గెలుపులో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోటె శ్రీనివాస్, మధుసూదన్ గౌడ్, సొప్పరి నర్సింహా, కంచుకోట నర్సింహా, సిల్వర్ లింగయ్య, లెంకపోతుల విఠల్ గౌడ్,శివాజీ, ఐలయ్య,పల్లె ఆంజనేయులు,హరికృష్ణ, చేగూరి శ్రీనివాస్, శివచారి,అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఏ.పి.జె.అబ్దుల్ కలామ్ ఆదర్శప్రాయులు

**ఉప్పల శ్రీనివాస గుప్త...**



**హైదరాబాద్,విశాల భారతి:** దేశ అంతరిక్ష ప్రయోగాలు, దేశ రక్షణకు అబ్దుల్ కలామ్ ఎంతగానో కృషి చేశారని తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్త పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్.ఆర్.ఆర్.చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఎల్.బి.నగర్ చిత్రా లేఅవుట్ లోని మహాత్మ గాంధీ లా కాలేజ్ లో డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా అబ్దుల్ కలామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిత్ర లేఅవుట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పెండ్యాల నాగేశ్వరరావు మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ ఏరోనాటికల్ ఇంజనీరుగా రక్షణశాఖకు చెందిన డి.ఆర్.డి.ఓ.లో చేరారని తెలిపారు. 1962లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థఇస్రో ఎంతో ఘనత సాధించారని కొనియాడారు. ఈ సందర్భంగా ఉత్పల అరుణ జ్యోతి (హైదరాబాద్), డాక్టర్ నల్లదీగ శ్రీనివాసాచార్యులు (హైదరాబాద్), డాక్టర్ డి.చక్రధర్ (హైదరాబాద్), లావు నరేంద్ర సాయి (పచ్చల తాడిపర్రు) లకు ఎ.పి.జె.అబ్దుల్ కలామ్ అవార్డుతోపాటు ఘనంగా సత్కరించారు. డాక్టర్ లయన్ ఎస్.రామచంద్ర రావు ద్వారా పేద కళాకారులకు ఆర్థిక సహాయం అందజేశారు. చిన్నారులు చేసిన నాట్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈకార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ గంగుల గోవర్ధన్ రెడ్డి, ఆకుతోట రాములు, మార్గం రాజేష్, నిర్వాహకులు కె.మురళీమోహన్ రాజు, ఎస్.రామచంద్ర రావు, గోదా కృష్ణా రెడ్డి, అలహరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల సస్పెన్షన్ ఎత్తివేయాలి

**తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ చైర్మన్ బొమ్మిరెడ్డి కృపాకర్ రెడ్డి**

**హైదరాబాద్,విశాల భారతి:** ఆ కారణంగా నల్గొండ జిల్లాలో సస్పెండ్ చేసిన అగ్రికల్చర్ అధికారులను వెంటనే వీధిలోకి తీసుకొని సొంత జిల్లాలకు పంపించాలని తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ చైర్మన్ బొమ్మిరెడ్డి కృపాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతులకు నిజాయితీగా సేవలందిస్తున్న అధికారులపై సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరారు. ఆదివారం నారాయణగూడ లోని ఓ హోటల్లో అసోసియేషన్ స్టేట్ లెవెల్ ఎగ్జిక్యూటివ్ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కృపాకర్ రెడ్డి మాట్లాడారు. మండల వ్యవసాయ అధికారులు సీజన్ కు ముందే ఎరువుల ప్రణాళికను జిల్లా అధికారులకు సమర్పించినప్పటికీ సరాపరలో జాప్యానికి బాధ్యులను చేసి వారు ఎలాంటి వివరణ ఇచ్చే అవకాశం ఇవ్వకుండా ఏడుగురిని సస్పెండ్ చేయడం బాధాకరమన్నారు. కొంత మందిని ఇతర జిల్లాలకు బదిలీ చేయడం సరి కాదన్నారు. రైతుబంధు, రైతు బీమా పథకాలు, వరి ధాన్యం కొనుగోలు, రైతు రుణమాఫీ,పిఎం కిసాన్ వంటి కార్యక్రమాలకు ఎలాంటి అవినీతి తావు లేకుండా సమర్థవంతంగా వ్యవసాయ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వంలోని అన్ని విభాగాల్లో ప్రమోషన్స్ జరుగుతున్నాయని కానీ వ్యవసాయ శాఖలో మాత్రం ప్రమోషన్లు ఇవ్వడం లేదన్నారు. అర్హులందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సస్పెండ్ అయిన అధికారులను వెంటనే సస్పెన్షన్ ఎత్తివేసి వారికి అదే జిల్లాలో పోస్టింగ్ ఇవ్వాలని కోరారు. రైతులకు నిజాయితీగా సేవలందిస్తున్న వ్యవసాయ అధికారులకు కార్యాలయాల నిర్వాహనకు వాహన సౌకర్యం, కంప్యూటర్, ప్రింటర్, ఇంటర్నెట్, అటెండర్ కార్యాలయం నిర్వాహనకు ఖర్చులు మంజూరు చేయాలన్నారు. వ్యవసాయ శాఖలో కొత్త మండల జిల్లాలకు పోస్టులు మంజూరు చేసి ప్రమోషన్లు ట్రాన్స్ఫర్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి కృపాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, విజయనిర్మల, సంతోషి, మానస, రమ్యశ్రీ, గిరిప్రసాద్, యాకయ్య తోపాటు అసోసియేషన్ ఈసి ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

**ఆహ్వానించిన పటాన్ చెరు నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్**



**పటాన్ చెరు,విశాలభారతి:** బొల్లారం మున్సిపాలిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ యూత్ నాయకుడు విష్ణు బృందం కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించాయని విమర్శించారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు వచ్చిందని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ శ్రీకాంత్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్ వడ్డె క్రిష్ణ, ఎంపీపీ రవీందర్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ క్రిష్ణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరేందర్, కరుణాకర్ పాల్గొన్నారు.



## అభివృద్ధి మా నినాదం..సంక్షేమం మా విధానం

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **అమీన్ పూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం ప్రారంభం..**
- **ఆత్మీయ స్వాగతం పలికిన కాలనీవాసులు..పార్టీ కార్యకర్తలు..**



**పటాన్ చెరు,విశాలభారతి:** కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమం మరింత ముందుకు కొనసాగాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీని నిండు మనస్సుతో ఆశీర్వదించి, హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వెదిరి టౌన్షిప్, హెచ్ఎంటి కాలనీలలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వెదిరి కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా కాలనీలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. గత పదేళ్ల కాలంలో అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన ప్రగతిని వివరించారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా అమీన్ పూర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసి 150 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టామని పేర్కొన్నారు. నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి తమ సంపూర్ణ మద్దతును ఎమ్మెల్యే జిఎంఆర్ కు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు కల్పన ఉపేందర్ రెడ్డి, రాజేశ్వరి, స్థానిక ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







# ఈ ఎన్నికలు 'కాస్ట్ లీ' గురూ

- **అసెంబ్లీలో చోటుకోసం భారీమూల్యం తప్పదు.**
- **కోట్లు గుమ్మరిస్తేనే అసెంబ్లీలో అడుగుపెట్టేది.**
- **రాజకీయం సామాన్యునికి అందని ద్రాక్షేనా ఇక.**

**షాద్ నగర్,విశాలభారతి:** రాజకీయాలు మారాలంటే యువత రాజకీయాలలోకి రావాలి..సామాన్యుని బతుకు ముఖచిత్రం మారాలంటే బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎన్నికల్లో పోటీ చేయాలి.. ఇక ఈ మాటలన్నీ నీటి మూటలేనా.. రాజకీయం చేయాలంటే కావాల్సింది ఇక నోట్ల కట్టలే.అసెంబ్లీ చోటుకోసం అభ్యర్థులు కోట్లు గుమ్మరించక తప్పని పరిస్థితి.ఇంత ఖర్చుపెట్టిన గెలుపు గ్యారెంటీయా అంటే అదిలేదు. తెలంగాణలో మునుగోడు, హుజురాబాద్, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో జరిగిన ఉప ఎన్నికలలో పెద్ద ఎత్తున డబ్బు ప్రవాహం కనిపించింది.విచ్చలవిడిగా డబ్బుల పంపిణీ జరిగినట్టు మీడియాలో అనేక కథనాలు వెలువడ్డాయి.డబ్బుల కోసం ఓటర్లు రోడ్డుపై ఆందోళన చేసిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఆ ఎన్నికల ప్రభావం ఈసారి అసెంబ్లీ ఎన్నికలపై పడనుంది. నియోజకవర్గంలో ఎంత చరిష్మా ఉన్నవారైనా ఖర్చు పెట్టందే గట్టు ఎక్కలేని పరిస్థితి.

**షాద్ నగర్ పై నాయకులకు క్రేజ్.**

షాద్ నగర్ నియోజకవర్గం హైదరాబాద్ కు దగ్గరగా ఉండటంతో దీనిపై రాజకీయనాయకులకు ఒక రకమైన క్రేజ్ ఏర్పడింది.నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికలలో ఈసారి డబ్బు, మద్యం తీవ్రప్రభావం చూపించే అవకాశాలు అధికంగా కనిపిస్తునాయి. 2018 ఎన్నికలతో పోలిస్తే ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చు చాలా అధికంగా వుండే పరిస్థితి కనిపిస్తుంది.ఈసారి ఎన్నికలకు బిఆర్ఎస్ చాలా ముందుగా అభ్యర్థులను ప్రకటించింది.

బిఆర్ఎస్ తమ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కే టికెట్ కేటాయించింది. కాంగ్రెస్ నుంచి వీర్లపల్లి శంకర్ ను పార్టీ అభ్యర్థిగా బరిలోకి నిలిపింది.బీజేపీ నుంచి ఇంకా టికెట్ ఎవరికీ ప్రకటించకున్న ఆశావహులు ఎవరికి వారే తమ ప్రయత్నాలు సాగిస్తున్నారు.రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది.పార్టీలు గ్రామాల్లో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఓటర్లను ఆకర్షించడానికి అన్ని రాజకీయ పార్టీలు రకరకాల ప్రలోభాలతో ఎన్నికలకు సిద్ధంగా ఉన్నారు. నియోజకవర్గంలో అన్ని పార్టీలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ప్రచారం చేసుకోవడానికి అభ్యర్థులు భాగానే ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి. ఎన్నికలలో డబ్బు, మద్యం పంపిణీకి అవకాశాలు అధికంగా ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. గ్రామాలలో కుల సంఘాలు, యువత మహిళా సంఘాల సభ్యులతో సమావేశాలు నిర్వహించి ఓట్లు తమకే వేయాలని కోరనున్నారు.గ్రామాలలో తమ నుంచి ఓటర్లు జారిపోకుండా చూడడానికి ఆ గ్రామాలలో వివిధ సంఘాల నాయకులను, కింది స్థాయి నాయకులను కాపాడుకోవడానికి సామ, దాన, దండోపాయాలను ఉపయోగిస్తూ నానా పాట్లు పడుతున్నారు.ఏది ఏమైనా ఈ ఎన్నికలలో డబ్బు, మద్యం జోరుగా పంపిణీ జరిగి ఖరీదైన ఎన్నికలుగా మిగిలిపోతాయనే గుసగుసలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి.

**రాజకీయం సామాన్యునికి అందని ద్రాక్షేనా.**

ఇన్ని కోట్లు కుమ్మరించి రాజకీయాలలో పోటీ చేయడం సాధ్యమేనా, రాజకీయాలు, పదవులు సామాన్యునికి అందని ద్రాక్షేనా అనే అనుకుంటున్నారు.ఇక సామాన్యులు, యువత రాజకీయాలలోకి వచ్చేదేలా, వచ్చినా నెగ్గుకోచ్చేది ఎలా.డబ్బు ఉన్నోడిదే అధికారం, పదవులు అంటూ సామాన్యులు పెదవివిరుస్తున్నారు.



## సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా ప్రజా మేనిఫెస్టో

**-కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**

**శేరిలింగంపల్లి విశాల భారతి :** ప్రజలకు మరింత చేరువయ్యేలా అన్ని వర్గాల సంక్షేమం,అభివృద్దే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టో ను ముఖ్యమంత్రి కెసిఆర్ విడుదల చేసిన శుభ సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ బొల్లారం చౌరస్తా వద్ద కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు , నాయకులు,కార్యకర్తలతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎల్లవేళలా పేదల గురించి,పేదల సంక్షేమానికి పాటుపడుతూ,అహర్నిశలు కృషిచేస్తూ,తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ,నేడు బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేసి అత్యున్నత భావాలు గల పేదల పక్షపాతి అని పేర్కొన్నారు. రాములు ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ తధ్యమని,బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో తో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అయిందన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజల బ్రహ్మానందం పట్టడం ఖాయమని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ నాయకులు మ్రపు గంగాధర్ రావు,బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, కలిదిండి రోజా , చంద్రిక ప్రసాద్,వరలక్ష్మి, సుప్రజ,స్వరూప,రాణి,లత, సాయి యాదవ్, రాజేష్, అబ్రహం,శివ,నరేష్,వెంకటేష్, శ్రీనివాస్,చిరు,చందు,సుధాకర్, సోమేశ్వరరావు ,గోపాల్ రావు, రమేష్,పాండు,వంశీ,రాకేష్, అవినాష్,ప్రసాద్,బాబు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

- **ప్రారంభించిన కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు**
- **బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు**



**పటాన్ చెరువిశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ అమీన్ పూర్ మున్సిపల్, మండల కార్యాలయాన్ని ఆ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు ప్రారంభించారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ నవ్య కాలనీ చౌరస్తా రోడ్ వద్ద నూతన ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి రూపొందించిన పాట సీడీని ఆవిష్కరించారు. అనంతరం వాణి నగర్ కాలనీ రవి గౌడ్ ఆధ్వర్యంలో, మంజీరా కాలనీ ఎల్లయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి 60 మంది కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని కాంగ్రెస్ కండువాలను కప్పి శ్రీనివాస్ గౌడ్ ఆహ్వానించారు.



విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com





# బీసీల ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం కృషి

**ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**

**ఎల్‌బీనగర్, విశాల భారతి :** రాష్ట్రంలో బీసీల ఆత్మగౌరవం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం చింతలకుంట ప్రలవి గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలకు ఆత్మగౌరవ భవనానికి ఉప్పల్ భగాయత్ లో 5 ఎకరాల భూమి కేటాయించినట్లు తెలిపారు. సమైక్యపాలనలో అప్పటి ప్రభుత్వాలు విశ్వబ్రాహ్మణుల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. స్వరాష్ట్రం వచ్చాకే వారికి సీఎం కేసీఆర్ 5 ఎకరాల స్థలం కేటాయించడమే కాకుండా, భవన నిర్మాణానికి రూ.5 కోట్లు శాంక్షన్ చేశారని తెలిపారు. రాబోయే రోజుల్లో విశ్వబ్రాహ్మణుల న్యాయబద్ధమైన కోరికలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వెనుకబడిన కులాల వారి అభ్యున్నతి కోసం రాబోయే రోజుల్లో కేసీఆర్ మంచి పథకాలను తీసుకొస్తారని తెలిపారు. కావున వచ్చే ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు వాసుపై దాడి హేయమైన చర్య

- **రౌడీ షీటర్ల అండ దండలతో జర్నలిస్టుపై దాడి**
- **జర్నలిస్టులపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి**
- **జర్నలిస్ట్ పై దాడి చేసి జర్నలిస్ట్ పైనే కేసు పెట్టిన వైనం**



**శామీర్ పేట్,విశాలభారతి:** సమాజానికి నాలుగు పిల్లర్లు న్యాయం, చట్టం, రాజకీయం, నాలుగో పిల్లర్ మీడియా అలాంటి జర్నలిస్టుల పైన దాడులు చేస్తున్న కఠిన చర్యలు తీసుకునే విధంగా చట్టం చేయాలని పలువురు జర్నలిస్టులు డిమాండ్ చేశారు. శుక్రవారం అలియాబాద్ చౌరస్తాలోని పిస్తా హౌస్ హోటల్ దగ్గర సిఎంఆర్ కన్వెన్షన్ హాల్లో మంత్రి మల్లారెడ్డి నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని అనంతరం బయటికి శామీర్ పేట్ విశాలభారతి దినపత్రిక విలేఖరి వచ్చాడు. తిరుగు ప్రయాణంలో బాగంగా తన వాహనం వైపు వెళుతుంటే వేణు అనే వ్యక్తి వచ్చి జర్నలిస్టు వాసును దుర్భాషలాడాడు. అంతేకాకుండా అతనిపై దాడి చేశాడు. ఆ దాడిలో వాసు కుడిచేతి నాలుగవ వేలిని కోరకడంతో పళ్ళు లోపలికి దిగాయి. దీంతో జర్నలిస్టుల వాసుపై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటివి మరొకసారి పునరావృతం కాకుండా చూడాలని స్థానిక విలేకరులు పరుశురాం ,రవి గౌడ్,రాము, సత్యనారాయణ ,అమర్,డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రతిపక్ష కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేటటువంటిది జర్నలిస్టు వృత్తి అని, అలాంటి వృత్తిలో సేవలు అందించే వాసుపై దాడి చెయ్యడం హేమమైన చర్యని అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిజానికి మరింత గౌరవం పెరుగుతుందని ఆశించాము కానీ దురదృష్టవశాత్తు సమాజంలోని కొన్ని దుష్టశక్తులు జర్నలిస్ట్ లపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు.

# ఎన్నికలకు పటిష్ట భద్రత

- **ఎలక్షన్ రూల్స్ పై సిబ్బందికి అవగాహన**
- **రాచకొండ సీపీ డీఎస్‌చౌహాన్**



**విశాల భారతి, హైదరాబాద్:** త్వరలో రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని రాచకొండ సీపీ డీఎస్‌చౌహాన్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగరి అరోరా ఇంజినీరింగ్ కాలేజ్ లోని డీఆర్ సీ సెంటర్ ను ఆయన విజిట్‌చేశారు. అక్కడి స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మోత్కూరు, ఆత్మకూరు పీఎస్‌లను సందర్శించి అక్కడి పని తీరును పరిశీలించి వారికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను పక్కాగా నిర్వహించడానికి తమ వంతు కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను సిబ్బందికి అందించామని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే కిందిస్థాయి సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద పరిజ్ఞానాన్ని, అవగాహనను కల్పించడానికి సిబ్బందితో సమావేశాలను కూడా నిర్వహిస్తున్నామన్నారు. రాచకొండ పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలలో అసెంబ్లీ ఎన్నికలను ఎటువంటి అవకతవకలు జరగకుండా నిర్వహించడానికి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సందర్భంగా చౌహాన్‌పేర్కొన్నారు. పాత నేరస్థులను బైండోవర్ చేస్తున్నామని, అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి అవసరమైన చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.



# బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చెయ్యాలి

- **అల్వాల్ కాంగ్రెస్ నేతలు బిఆర్ఎస్ చేరికలు**
- **ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్**

**అల్వాల్,విశాలభారతి:** సీఎం కెసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై అల్వాల్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో పార్టీ చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలే ప్రజలకు న్యాయం చేస్తున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**శామీర్ పేట్, విశాలభారతి:**
దేవర యంజాల్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002 నుండి 2003 లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం దేవర యంజాల్ లోని ప్రకృతి వెన్యూ హాల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పదవ తరగతి పూర్తి అయ్యి 20 సంవత్సరాలు గడుస్తున్నా సందర్భంగా వారు ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ప్రధానోపాధ్యాయుడు సాంబశివారెడ్డి, సత్యనారాయణ, ఉపాధ్యాయులు నర్సింగ్ రావు, బాపురెడ్డి,రాజశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్, కృష్ణ,రమేష్‌లను విద్యార్థులు ఘనంగా సన్మాన నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు



సాంబశివారెడ్డి, మాట్లాడుతూ మీ పిల్లలకు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. అదేవిధంగా రోజులో రెండు గంటలు మీ ఆరోగ్యం కోసం కేటాయించాలని అన్నారు. పూర్వ విద్యార్థులు రీటా,అనురాధ, స్వర్ణలత కల్పన,భానుప్రియ, పద్మ,మహేందర్, సురేందర్ రెడ్డి, బిక్షపతి, ప్రసాద్ రెడ్డి, సాయి కిరణ్, సత్యనారాయణ, పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదివారం విడుదల చేసిన మేనిఫెస్టో ప్రకటించిన సందర్భంగా 135వ డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ ఆధ్వర్యంలో భూదేవినగర్ లోని అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాల వేసి కార్యకర్తలంతా హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు.